## ఘనంగా కార్తీక్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కార్తీక్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్



నవాబుపేట బీఆర్ఎస్ కార్యాలయంలో..

వికారాబాద్/నవాబుపేట మార్చి1: బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ కలిసి పుట్టిన రోజు శుభాకాం క్షలు తెలిపారు. వారితో పాటు నాయకులు పాల్గొన్నారు. నవాబుపేట బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు అంతమోళ్ల దయాకర్‌రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేశాడు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కద్చర్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బసిరెడ్డి గారి విష్ణువ ర్ధన్‌రెడ్డి, కార్యనిర్వాహక నేతలు పురుషోత్తంచారి, శాంతి కుమార్, బీఆర్ఎస్ మండల నేతలు మల్లారెడ్డి, జగన్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, నగేశ్, మల్లేశ్, ఆసిరెడ్డి గారి వెంకట్‌రెడ్డి, పులుమామిడి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు కురువ రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## అండగా ఉంటాం..అధైర్యపడొద్దు



కులకచర్ల, మార్చి 1 : మండల పరిధిలోని పీరంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అనారోగ్యానికి గురికావడంతో శనివారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఆయన ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తాము అండగా ఉంటామని అధైర్యపడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పీరంపల్లి రాజు, అంతారం మొగులయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో డ్రాయింగ్ పోటీలు



కులకచర్ల, మార్చి 1 : విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు కులకచర్ల కేజీబీవీ పాఠశాల ఎస్‌వో దేవి అన్నారు. కులకచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ఘనంగా ఎంఐఎం ఆవిర్భావ వేడుకలు



ధారూరు, మార్చి 1: ఎంఐఎం పార్టీ 67 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం అవిర్భావదినోత్సవాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు మోహిజ్‌ఖురషి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకు న్నారు. మండల కేంద్రంలోని క్రికెట్ గ్రౌండ్‌లో జెండాను ఎగురవేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సల్మాన్ ఖురేషి, శాహిన్‌ఖురేషి, జమీర్ ఖురేషి, ముస్తఫా, అబ్దుల్ రహిమ్, నభీ, అబ్దుల్ మాజీద్, హరీఫ్, దాహూద్ ఉన్నారు.

## స్కార్పియోలో మంటలు



పరిగి, మార్చి 1:డ్రోన్ సహాయంతో మొక్క జొన్న చేనుకు పురుగుల మందు పిచికారీ చేసేందుకు తీసుకువచ్చిన వాహనం (స్కార్పియో)లో మంటలు చెలరేగిన సంఘటన పరిగి మండలం లక్నాపూర్ సమీపంలో జరిగింది. లక్నాపూర్ గ్రామానికి చెందిన కుర్వ రాములు తమ మొక్కజొన్న పంటకు ఆశించిన పురుగుల నివారణకు పురుగుల మందు పిచికారీ కోసం కులకచర్ల మండలం ముజాహిద్‌పూర్ నుంచి డ్రోన్ అద్దెకు తీసుకువచ్చాడు. శనివారం లక్నాపూర్ సమీపంలోని పంట పొలంలో పురుగుల మందు పిచికారీ చేసే సమయంలో డ్రోన్ చార్జర్‌లు గల స్కార్పియో వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

# అమరుల యాదిలో..

## ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారికి నివాళులు



వికారాబాద్‌లో..



కొడంగల్‌లో..

వికారాబాద్, మార్చి1 : అమరవీరులకు మరణం లేదు.. జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించే ఉంటారని మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ అన్నారు. శనివారం మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆనంద్ మాదిగ వారి ఆఫీసులో మాదిగ అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం మందకృష్ణ మాదిగ సారథ్యంలో మీ యాదిలో.. ఆశయాల దారిలో శ్రమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ దళిత సంఘాలు నాయకులు జగదీష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అనంతయ్య, ఎమ్మార్పీఎస్ ధారూర్ మండల ఇన్‌చార్జి రాజు, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు మధు, మనీ, అనిల్ పాల్గొన్నారు.

**కొడంగల్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం అమరులైన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ కూడలిలో ఎమ్మార్పీస్ జిల్లా కార్యదర్శి అంజిమాదిగ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 33 లక్షల జనాభా కలిగిన మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కేటాయించడం అన్యాయంగా పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు 11శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు రమేశ్‌బాబు, తెలంగాణ ఉద్యమ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్‌తో పాటు ఎమ్మార్పీస్ నాయకులు చంద్రశేఖర్, హనుమప్ప, కనకప్ప, సాయిలు, శివకుమార్, రమేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**దోమ:** అమర వీరుల త్యాగాలు మరువలేనివని దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బందెయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు దోమ మండల కేంద్రంలోని అబేద్కర్ విగ్రహం దగ్గర మండల ఎమ్మార్పీస్ సంఘం ఆధ్వర్యంలో మాదిగ అమర వీరులకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్,హెచ్ నర్సింహులు, లక్ష్మణ్, యాదయ్య, బాపురం వెంకయ్య, కుమార్, రాములు, పాండు, కిష్టయ్య, శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల :** కులకచర్ల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కులకచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు నాగని వెంకట్‌రాములు, అధికార ప్రతినిధి నల్లమల మొగులయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూర్ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ప్రచార కార్యదర్శి గుండుమల్ల వెంకటయ్య, సలహాదారులు నాగని బిచ్చయ్య, మండల దళిత సంఘం నాయకులు కృష్ణయ్య, ఎల్లయ్య, వెంకటయ్య, వెంకటయ్య, లాలు, రాములు, వెంకట్‌నర్సింహులు, చంద్రయ్య, బాల కృష్ణ, భరత్‌రెడ్డి, భాను, ప్రవీణ్, రాములు పాల్గొన్నారు.





*వికారాబాద్, మార్చి 1 : బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్‌లను శనివారం వారి వారి నివాసంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కలిసి సన్మానించారు. వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు గోపాల్‌ముదిరాజ్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ గాండ్ల మల్లికార్జున్, వికారాబాద్ మండల అధ్యక్షులు నారేగూడెం మహిపాల్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు పడిగళ్ల అశోక్ తదితరులు ఉన్నారు.*

## మనస్తాపంతో వ్యక్తి మృతి

ధారూరు, మార్చి 1: మనస్తాపంతో వ్యక్తి మృతి చెందిన ఘటన ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. శనివారం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ధారూరు మండలం చింతకుంట గ్రామానికి చెందిన తెలుగు గోరయ్య కుమారుడు ఆనంద్ (28) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. నాలుగు సంవత్సరాల క్రితం మండల పరిధిలోని కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన మనీలాతో వివాహం జరిగింది. వారికి ప్రస్తుతం ఎడాదిన్నర పాప ఉంది. సంసార విషయంలో భార్యా భర్తలు గొడవపడి మనీలా మూడు నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది.అప్పటి నుంచి ఆనంద్ తాగుడుకు బానిసయ్యాడు. భార్య సంసారానికి రావడంలేదని శుక్రవారం ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తల్లి మాణిక్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇద్దరి మృతికి కారణమైన లారీ డ్రైవర్ రిమాండ్

తాండూరు రూరల్, మార్చి1: రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతికి కారకుడైన లారీ డ్రైవర్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డి శనివారం తెలిపారు. శుక్రవారం తాండూరు మండలం, చెంగోల్ గ్రామానికి చెందిన నర్సింహులుగౌడ్(35),గోపయ్యగౌడ్(65) స్కూటీపై వెళుతుండగా, చెంగోల్ గ్రామ సమీపంలోని బైపాస్ రోడ్డు దాటుతుండా లారీ డ్రైవర్ మైనోద్దీన్ మద్యం మత్తులో అతి వేగంగా వచ్చి స్కూటీని ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు మృత్యువాతపడ్డారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని, కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు.



కులకచర్ల, మార్చి 1 : మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో మూడు నెలలుగా నిర్వహిస్తున్న రాణీలక్ష్మిబాయి ఆత్మరక్షణ శిక్షణ శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి కులకచర్ల ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి హాజరై ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సబిత, పీఈటీ అనూష, పాఠశాల సిబ్బంది మహేశ్, కరిమొద్దీన్, సాయిలు, విక్రమ్ పాల్గొన్నారు.

## ఆరోగ్య మందిర్ సేవలకు ప్రాధాన్యం



తాండూరు పట్టణంలోని ఆరోగ్య కేంద్రాలను పరిశీలిస్తున్న పీఆర్‌సీ సభ్యులు

తాండూరు, మార్చి1: కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఆరోగ్య మందిర్ (పట్టణ ఆరోగ్య కేంద్రం), కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ) సేవల పురోగతికి కేంద్రం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని పాపులేషన్ రిసోర్స్ సెంటర్(పీఆర్‌సీ) సభ్యులు డా.రాజేష్, డా.సురేశ్ అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని ఆరోగ్య కేంద్రాలను డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.రవీందర్ యాదవ్‌తో కలసి పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలకు కావలసిన వైద్య సేవలను మెరుగుపరచడంతో పాటు గైనకాలజిస్టులను, అల్ట్రా స్కానింగ్ సేవల సిబ్బందిని భర్తి చేసే అవసరం ఉందన్నారు. ఆ దిశగా దృష్టి సారిస్తామన్నారు. రోగులకు మెరుగైన సేవలను అందించే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిధర్, వనిత, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

దౌల్తాబాద్, మార్చి 1: చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజాన్ని తీర్చిదిద్దుకుందామని ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశానుసారంగా పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మాదర ద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి నిషేధంతో పాటు జరిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రోడ్డు భద్రతలపై అవగాహన కలిగి ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరంగా పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు వంటి వాటిని వివరించారు. ఆపత్కాలంలో డయల్ 100, షీ టీం 181, మానవ అక్రమ రవాణా 1098, సైబర్ నేరాలకు సంబంధించి 1930 టోల్ నంబర్ ఉపయోగాల వంటి వాటిని పూర్తిగా అర్థమయ్యే తరహాలో ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైన్స్‌ఫేర్‌తో విద్యార్థులకు విజ్ఞానం

కులకచర్ల, మార్చి 1: విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించేది సైన్స్‌ఫైర్ అని కులకచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, కులకచర్ల ఎంఈవో అబీబ్‌హైమద్ అన్నారు. మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్‌ఫైర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను తయారు చేసి ప్రదర్శించారు. సైన్స్ ఫైర్‌ను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించేందుకు సైన్స్ ఫేర్ దోహదపడుతుందన్నారు. విద్యార్థుల ప్రతిభకు ఇది పదునులాంటిదని అన్నా రు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




తాండూరు రూరల్, మార్చి 1: విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తాండూరు మండలం, ఐనెల్లి(జినుగుర్తి) ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు. శనివారం పదోతరగతి, ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి.

## నేటి నుంచి భక్త శిరియాళ నాటకం ప్రారంభం

దోమ, మార్చి 1: మండల పరిధిలోని పెద్దతాండ బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం రాత్రి నుంచి భక్త శిరియాళ వీధి నాటకం ప్రారంభం కానున్నట్లు సేవాలాల్ జగదంబ భజన మండలి సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి 8 గంటలకు భక్త శిరియాళ వీధి నాటకం ప్రారంభమై మరో మూడు రాత్రులు కొనసాగుతుందని పేర్కొన్నారు. భక్తి భావం పెంపొందించాలనే లక్ష్యంతో దీనిని ప్రదర్శిస్తున్నట్లు వారు తెలిపారు.



వికారాబాద్, మార్చి 1 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను హైదరాబాద్‌లోని వారి నివాసంలో వికారాబాద్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు చైతన్య కిరణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామచందర్‌రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ పరినామాలపై చర్చించారు.

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

నవాబుపేట, మార్చి1: మండల కేంద్రానికి చెందిన దాతాపూర్ గ్రామ కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో భోజిరెడ్డి, ప్రభాకర్, శంకర్‌గారి శ్రీవాస్‌రెడ్డి, రాములు యాదవ్, సంగం రెడ్డి, చింతల ఆశోక్‌రెడ్డి, నర్సింహగౌడ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు చాలా ఉన్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒకటి కూడా అమలు చేయకుండా కాలయాపాన చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడం, గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ మొత్తం భ్రష్టు పట్టిపోవడం వంటి కారణాలతో బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు.



తాండూరు, మార్చి1: నియోజకవర్గ పరిధిలోని 77 మందికి ముంజూరైన రూ 33 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆపదలో ఆసుపత్రిలో చేరిన వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

తాండూరు రూరల్, మార్చి 1: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో చెన్‌గేష్‌పూర్ ఇందిరమ్మ లబ్దిదారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద చెన్‌గేష్‌పూర్ గ్రామాన్ని గుర్తించి, 144 మంది ఇంది రమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేశామన్నారు. లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇండ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందన్నారు. దశలవారీగా అర్హులైన వారికి ఖచ్చితంగా ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, మాజీ ఎంపీటీసీ జన్నె నాగప్ప, పలువురు అధికారులు ఉన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పేదలకు పంపిణీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య

పరిగి, మార్చి1: పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకులగడ్డలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లను వెంటనే పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం పరిగిలో జరిగిన సీపీఎం ఏరియా కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తుంకులగడ్డలో గతంలో నిర్మాణం చేపట్టిన ఇండ్లను వెంటనే పేదలకు అందించాలన్నారు. పరిగి నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.10లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలాలు లేని పేదలకు 150 చదరపు గజాల స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించాలన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో నిర్మించిన ఇండ్లను పంపిణీ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల మున్సి పాలిటీలో విలీనమైన సుల్తాన్‌పూర్, సయ్యద్‌మల్కాపూర్, నస్కల్, రుక్కుంపల్లి, నజీరాబాద్ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను అమలు చేయాలని పేర్కొన్నారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో పరిగి ఏరియా కమిటీ సభ్యులు ఎం.డి.హబీబ్, సత్యయ్య, యాదయ్య, మాంజిల్, రఘురామ్, చెన్నయ్య, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

## మైనార్టీ హక్కుల పోరాట సమితి కమిటీల ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీల సభ్యులతో మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్ తదితరులు

కొడంగల్, మార్చి 1: పట్టణంలోని ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం మైనారిటీ హక్కుల పోరాట సమితికి సంబంధించి నియోజకవర్గ, మండల, టౌన్ కమిటీలను ఎన్నుకున్నట్లు మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్ తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్‌గా ఎస్‌ఎస్ సలాం, కో-కన్వీనర్‌గా మహ్మద్ సీరాజ్, టౌన్ కన్వీనర్‌గా మహ్మద్ రఫిక్, మహ్మద్ నజీర్, కో- కన్వీనర్‌లుగా అబ్దుల్ రావుఫ్, మండల కన్వీనర్‌గా మహ్మద్ హాకీం, కో-కన్వీనర్‌గా మహ్మద్‌తో పాటు దౌల్తాబాద్ మండల నుంచి మండల కన్వీనర్‌గా అయ్యూబ్, కోస్గి మండల కన్వీనర్‌గా రఫి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల అన్ని స్థాయిల పదవుల్లో ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లింల అభివృద్ధికి 12శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింలకు జనాభా శాతం మేరకు రిజర్వేషన్ కల్పించాలని, సచార్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మహమ్మద్ వసీమ్, కొడంగల్ నియోజకవర్గ మైనారిటీ నాయకులు డా.నవాజ్‌తో పాటు మహ్మద్ ఫాయూమ్ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన చెన్నకేశవ ఆలయ నిర్మాణానికి విరాళాలు

పెద్దేముల్, మార్చి 1: మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో 11వ శతబ్దానికి సం బంధించి ఒక ఆలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్థులంతా కలిసి ఆలయ సమీపంలో శుభ్రం చేసే పనులు ప్రారంభించారు. అది గమనించిన అదే గ్రామానికి చెందిన జానమొల్ల రఘువీర్ రెడ్డి రూ. లక్షా11వేలు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు నాగయ్య గౌడ్ రూ. 51 వేలు విరాళంగా అందించారు. గ్రామస్థులంతా కలిసి అతి పురాతనమైన చెన్నకేశవ ఆలయాన్ని పునర్ నిర్మాణ పనుల్లో దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఇంకా దాతలు ఎవరైన ఉంటే విరాళాలు ఇవ్వదలుచుకుంటే గుడి నిర్మాణం తొందరగా పూర్తి అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.